


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబరు 4, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-

## ఇక పెద్దాసుపత్రుల్లోనే కు.ని. ఆపరేషన్లు



హైదరాబాద్/లక్షీకాపూల్: మత్తు మందు వైద్యులు, ఐసీయూ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సౌకర్యమున్న పెద్దాసుపత్రుల్లోనే ఇక నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం కు.ని. ఆపరేషన్లు వికటించి నలుగురు మహిళలు మృతిచెందిన ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ నిర్వహించాలని, అన్ని అంశాలతో సమగ్ర నివేదిక అందజేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కావొద్దని హరీశ్‌రావు ఆదేశించారు. ఆపరేషన్లు అయిన మహిళలను ఆసుపత్రుల్లో ఒకరోజు పరిశీలనలో ఉంచి, ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారణ అయిన తర్వాతే ఇంటికి పంపించాలని సూచించారు. కాగా ఇబ్రహీంపట్నంలో గంటన్నరలోనే 34 మందికి కు.ని. ఆపరేషన్లు నిర్వహించినట్లుగా అధికారులు వెల్లడించినట్లు తెలిసింది. ఆపరేషన్‌కు, ఆపరేషన్‌కు మధ్య పరికరాలను శుభ్రంగా చేసేందుకు అవసరమైన సముయం కూడా తీసుకోలేదని తమ పరిశీలనలో తేలియిదని, ఇన్ఫెక్షన్ వల్లనే బాధితులు మృతిచెందినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. అంత హడావిడిగా ఆపరేషన్లు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందనీ, మహిళల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించకుండానే పంపించడం ఏమిటని మంత్రి అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇకనుంచి ఇలాంటి ఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ మాత్రం నిర్లక్ష్యం జరిగినా సంబంధిత జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి హరీశ్ హెచ్చరించినట్లు సమాచారం. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగే ఆసుపత్రులను పరిశీలించాలని, లోపాలను సరిదిద్దాలుని ఆదేశించినట్లు తెలిసింది. ఉన్నతాధికారులు కొందరు ఆఫీసులకే పరిమితమవుతున్నారని, వారుునికి ఒకసారైనా ఆసుపత్రులను సందర్శించకపోవడమేమిటని మంత్రి తప్పుబట్టినట్లు తెలిసింది.

### డెంగీ నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి...

ఇంటి చుట్టూ, ఇంటి లోపల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, డెంగీ నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. చార్మినార్ జోన్ సీనియర్ ఎంటమాలొజిస్టు నామాల శ్రీనివాస్, మిగతా నాయకులతో కలిసి డెంగీ వ్యాధి నివారణ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. అందులో భాగంగా నగరంలోని తన ఇంటి ఆవరణలో 10 గంటలకు 10 నిమిషాలపాటు నీటి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి 'ఆదివారం 10 క్లాక్ 10 మినిట్స్ క్యాంపెయిన్'వీడియో, ప్రచార సామగ్రిని విడుదల చేశారు.

# కర్నె, బూరలకు
# పార్టీ కార్యక్రమాల ఇన్ఫర్మేషన్ నిల్...!

**బీసీ నేతలని చిన్న చూపా?**

**కర్నె ను ఆహ్వానించకపోవడం పై క్యాడర్ అసంతృప్తి**

**ఓ సమావేశం లో మంత్రిని నిలదీసిన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు**

**అందరం కలిసి పని చేద్దామన్న మంత్రి**

**కానీ పరిస్థితి షరా ... మాములే,**

**బాహాటంగానే బూర అసంతృప్తి**





**( బద్దుల శ్రీధర్ యాదవ్)**

మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ లను మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి విస్మరిస్తున్నారా?, మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలకు వీరిద్దర్నీ ఉద్దేశపూర్వకంగానే దూరం పెడుతున్నారా?? అంటే అవుననే మీడియా సాక్షిగా బూర నర్సయ్య గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేయడం పరిశీలిస్తే స్పష్టమవుతుంది. మునుగోడు లో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ను ఆహ్వానించకపోవడం, ఆయనకు కనీసం సమాచారాన్ని కూడా ఇవ్వకపోవడం పట్ల ఇటీవల పుట్టపాకలో జరిగిన పార్టీ ముఖ్య నేతల, సర్పంచుల సమావేశంలో, సంస్థాన్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఏకంగా వేదికపైనే ఉన్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి, పార్టీ కార్యక్రమాల గురించి ఎందుకనీ మాజీ ఎమ్మెల్సీకి సమాచారం ఇవ్వడం లేదని ప్రశ్నించినట్లు సమాచారం. దానికి మంత్రి సమాధాన మిస్తూ " అటువంటిదేమీ లేదని, అందరం కలిసి పని చేద్దామని, ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతానని" హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే , ఆ తర్వాత పరిస్థితిలో మాత్రం ఎటువంటి మార్పు కనిపించడం లేదని కర్నె ప్రభాకర్ వర్గీయులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక కొందరైతే చేసేది లేక, పార్టీ నాయకత్వం తమని విస్మరిస్తోందని పక్క పార్టీల వైపు చూస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీలోని తమ వర్గీయులను కాపాడుకునేందుకు సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి రంగంలోకి దిగి, తన వ్యవసాయ క్షేత్రం వద్ద ముఖ్యనేతలతో సమావేశాన్ని నిర్వహించి, పార్టీ మారాలని యోచిస్తున్న పలువురు నేతలను బుజ్జగించినట్లు సమాచారం. మునుగోడు నియోజకవర్గం లో రెండు లక్షల 40 వేల ఓట్లు ఉంటే, అందులో ఒక్క బీసీలవే లక్షా 40,000 ఓట్లు ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలో పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధమని ఇప్పటికే కర్నె ప్రభాకర్, బూర నర్సయ్య గౌడ్ లు ప్రకటించారు. బీసీలు అత్యధికంగా కలిగిన మునుగోడు నియోజకవర్గ టికెట్ తనకు కేటాయించాలని కోరడంలో తప్పేముందని బూర నర్సయ్య మీడియా ముందే బాహాటంగానే ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల సమాచారాన్ని మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇవ్వకపోవడం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక పార్టీ కార్యక్రమాల సమాచారాన్ని తనకు తెలియజేయకపోయినప్పటికీ కర్నె ప్రభాకర్ మాత్రం మౌనంగానే ఉంటూ, పార్టీ నాయకత్వం ఎవరికి టికెట్ కేటాయించిన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తానని ప్రకటించారు. వీరిద్దరూ మునుగోడు ఉప ఎన్నిక లో పార్టీ టికెట్ ఆశిస్తుండడం, నియోజకవర్గ పరిధిలో బీసీలు అత్యధిక జనాభా కలిగి ఉండడం వల్ల పార్టీ కార్యక్రమాలకు వారిని ఉద్దేశపూర్వకంగానే దూరం పెడుతున్నారని పార్టీలోని బీసీ నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మునుగోడు నియోజకవర్గ పరిధిలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ కేవలం 6 నుంచి 8 శాతం ఓట్లు కలిసిన ఆదిపత్య కులాలైన వెలమ, రెడ్డిలు మాత్రమే ఈ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిథ్యం వహించారని గుర్తు చేస్తున్నారు. బీసీ నేతలు తమ ఓట్లను చూపించి, టికెట్ ఇవ్వాలని కోరుతుండడంతో, అది రుచించకనే మాజీ ఎమ్మెల్సీ, ఎంపీలను పార్టీ కార్యక్రమాలకు దూరం పెడుతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేతలైన కర్నె ప్రభాకర్, బూర నర్సయ్య గౌడ్ లను కలుపుకొని వెళ్లకపోతే పార్టీకే నష్టమని వారు పేర్కొంటున్నారు.



వార్త మిర్రర్

సోమవారం, సెప్టెంబరు 5, 2022

## ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు వాగ్మారే అభిషేక్ డిమాండ్



కొమరంభీం (అసిఫాబాద్),వార్త మిర్రర్:ఏజెన్సీ ప్రాంతంలో దళితులు తరతరాలుగా నివసిస్తున్న గాని రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ మాత్రం అందని ద్రాక్షగానే ఉంది. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడే దుర్భరమైన పరిస్థితిలో బతికిడు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన గాని దళితుల బతుకులు మాత్రం మారడం లేదు. ప్రభుత్వ పథకాలు ఎన్ని వచ్చిన గాని ఏజెన్సీ కారణంగా దళితులకు వర్తించడం లేదు. తెలంగాణ వస్తే కొంత ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితుల బతుకులు మారుతాయి అనుకుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది తప్ప ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు ఓరిగిందేమి లేదు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దళితుల మేలుకోరి దళిత బంధు పథకాన్ని పెట్టినప్పుడు చాలా సంతోషంగా ఉండే కానీ అదే ఒక నియోజకవర్గానికి 500 యూనిట్లు అనే సరికి కొంత ఆందోళనకు గురి కావల్సి ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని దళిత కుటుంబాలకు అందరికీ అందేటట్టు చూడాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నం.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు వాగ్మారే అభిషేక్

## పసి పిల్లల నుండి పండు ముసలి దాకా కేసీఆర్ సంక్షేమానికి పెద్దపీట. భువనగిరి టిఆర్ఎస్ నాయకుల. ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్:దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 50 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఒంటరి మహిళలు బీడీ కార్మికులకు వితంతు వృద్ధాప్య పెన్షన్లు 2016 / ఇస్తూ దివ్యాంగులకు 3016 / రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి అని అన్నారు పుట్టిన శిశువు నుండి చనిపోయే వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. 70 ఏళ్ల పరిపాలనలో కాంగ్రెస్ గాని బిజెపి ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని అన్నారు పల్లెల అభివృద్ధికి దండిగా నిధులు అందిస్తూ అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ దేంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఆర్ శ్రీనివాస్.



## ఢిల్లీలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మెగా ర్యాలీలో పాల్గొన్న, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్:ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనెలు, నిత్యవసర వస్తువులు పెరుగుతున్న ధరలతో కొట్టుమిట్టాడుతున్న సామాన్య ప్రజలపై మళ్లీ నిత్యావసర వస్తువులపై వస్తు సేవల పన్ను (%+ూ%) అదనపు భారాన్ని మోపింది.కేంద్ర ప్రభుత్వం పాల ఉత్పత్తులపై కూడా జిఎస్టి విధించింది, పాల ధరలను పెంచింది. ద్రవ్యోల్బణం నుండి పౌరులకు ఉపశమనం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు.దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రాజధాని న్యూ ఢిల్లీలో మెగా ర్యాలీ,రామ్ లీలా మైదాన్ లో మహేంగాయి పర్ హల్లా బోల్ కార్యక్రమంలో నిరసన తెలియజేయండం జరిగింది

## మన ఓటు మనమే వేసుకుంటే మనదే రాజ్యాధికారం మనమే ప్రజా ప్రతినిధులు. యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు. కొండ గిరి గౌడ్.



చౌటుప్పల్ వార్త మిర్రర్ :బిసి లను అణగారిన వర్గాలు అంటున్నారు.బీసీలు ఏ విధంగా అన గారినా వర్గాలు బీసీ ఓట్లతో ఎమ్మెల్యే మంత్రులై వేలాది కోట్లు సంపాదిస్తున్నారు.విషయం బీసీలు తెలుసుకోకుండా 1000“500 కు ఓట్లు అమ్ముకుంటున్నారు.ఎలక్షన్లో ఎమ్మెల్యేల ఎంపీలుగా పోటీ చేసి మన ఓట్లు మనమే వేసుకుని ఇతర వర్గాలు లాగే మనము కూడా పదవులు చేపట్టొచ్చు కదా స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా అణగారిన వర్గాలు వర్గాలు అని మనల్ని మనం తిట్టించుకొనుచున్నాం....ఈ విషయం బీసీలు ఎందుకు ఆలోచించడం లేదు బీసీల ఓట్లను ఇతర రాజకీయ పార్టీలకు వేయకుంటే వాళ్లకు డిపాజిట్ కూడా రాదు బీసీ మేధావులారా నాయకుల్లారా యువతుల్లారా మహిళల ఆలోచించండి ఆలోచించండి కొండ గిరి గౌడ్. యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు

## టిఆర్ఎస్ పార్టీ ఊరికొక మంత్రిని పెట్టిన వార్డు ఒక్క ఎమ్మెల్యేని పెట్టిన మునుగోడులో గెలిచేది బిజెపి నే బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్.



యాదాద్రి వార్త మిర్రర్:మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపుని ఎవ్వరూ ఆపలేరు రాష్ట్ర ముఖ్యమంత్రి మునుగోడులో ఊరికొక మంత్రిని పెట్టిన వార్డు ఒక ఎమ్మెల్యేగా పెట్టిన గెలిచేది బిజెపి పార్టీ అని అన్నారు. నాటి మల్లేష్ గౌడ్ కేసీఆర్ ఎన్ని సర్వేలు చేసిన మునుగోడులో గెలిచేది బిజెపి అని అన్నారు. అధికార పార్టీ మునుగోడులో ఎన్ని దళిత. బంధు లు ప్రకటించిన మునుగోడు ప్రజలకు ఎన్ని వరాలు ప్రకటించిన ఆ ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దేనని ప్రజలకు తెలుసు అని అన్నారు. బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్.

## గణేష్ నవరాత్రుల లో భాగంగా ముగ్గుల పోటీలు



చిట్యాల వార్త మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలో గల యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో మహిళలు అత్యధికంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాగర్ల గోవర్ధన్ ,యూత్ అధ్యక్షులు నీల శివప్రసాద్ ,ఆవుల ఆనంద్,ఉడుగు నరేందర్ ,మహేష్,మని.అనిల్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్ ప్రమాదంలో చిధ్రమైన జీవితం బాధిత కుటుంబాలను దాతలు ఆదుకోవాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్: ప్రేమించి పెళ్లి చేసుకుని అన్యోన్యం జీవిస్తున్న ఆ జంటలో రోడ్డు ప్రమాదం వారి జీవితాలలో పెనువిషాధం మిగిలించింది . నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన తోకల కృష్ణయ్య అదే గ్రామానికి చెందిన కవిత ను ప్రేమ వివాహం చేసుకొని దామచర్ల మండలం లోని కృష్ణవేణి పాఠశాల స్కూలు బస్సు డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. ఆరు సంవత్సరాల క్రితం సొంత పనిపై సూర్యాపేట కు వెళ్లి వస్తుండగా లారీ ఢీ కొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి రెండు కాళ్లు చేతులు చచ్చుబడి పోయి మంచానికే పరిమితం అయ్యాడు. అత్త గారు ఇచ్చిన స్థలాన్ని అమ్మి రెండుసార్లు ఆపరేషన్ చేయించామని అందుకు 32 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబాన్ని పోషించే ఇంటి యజమాని మంచానికే పరిమితం కావడంతో కృష్ణయ్య తల్లి భార్య పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పిల్లలను చదివించు కుంటున్నారు. వీరికి వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోవడం నెల నెల సరిపడా డబ్బులు లేకపోవడంతో మందులు వాడకపోవటం తో నరకయాతన పడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తన భర్త మందులకు నెలకు 10 నుంచి 15 వేల రూపాయలు ఖర్చు అవుతున్నదని తమకు ఆదాయం లేకపోవడం ఆస్తులు లేకపోవడంతో మందులు కొనలేక పోతున్నామని అవున దాతలు తన కుటుంబం పై దయవుంచి ఆర్థిక సహాయం అందించి కుట్ర తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలను వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం చేసే వారు ఎవరైనా తమకు నేరుగా గాని లేదా గూగుల్ పే ఫోన్ పే ఈ నెంబర్ కు8142054111 చేసి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నారు,

## ఆపదలో ఉన్న వారికి కొండంత భరోసా బైకని శ్రీశైలం యాదవ్





పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి తన వంతుగా సేవలందిస్తున్న సేవ గుణం
పిలిస్తే పలికే దైవం లాంటి గుణం అభిమానులకు ఆరాధ్య దైవం
గతంలో యాదవుల సంఘానికి మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు
నిరంతరం ప్రజాసేవకై పరితపించే మనస్తత్వం
ముక్కు సూటిగా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే తత్వం మాట ఇస్తే తన ను నమ్ముకున్న వాళ్లకోసం ఎంత దూరమైనా వచ్చే తత్వం ఒకే మాట ఒకే బాణం లాంటి గుణం అతనే దేవుడు శ్రీశైలం ప్రజలు ముద్దుగా ఏబీవీపీ శ్రీశైలం బైకనీ శ్రీశైలం యాదవ్ అని కూడా పిలుస్తారు

వార్త మిర్రర్. ఆమనగల్:రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీలో. ఆదర్శనగర్ కాలనీ 11 వ వార్డు. లో మంగలి వాణి గారు ఇటీవల మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న 11వ వార్డు కౌన్సిలర్ బైకని శ్రీశైలం యాదమ్మ యాదవ్ గారు తన వంతుగా 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు ఆపద ఉన్నవారికి పార్టీలకు అతీతంగా ఎవరున్నా సరే తన వంతుగా ఆర్థిక సాయం చేస్తుంటారు అని కాలనీవాసులు అన్నారు కాలనీలో ఏలాంటి సమస్య లు ఉన్న త్వరగా స్పందిస్తాడని కాలనీ సమస్యల గురించి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటాడని ఈ మధ్య జరిగిన బోనాల పండగకు కరెంటు స్తంభాలకు లైట్లు తనే దగ్గరుండి రెండు రోజులపాటు సమయం కేటాయించి లైట్లు వేయించాడు కొంతవరకు లైట్లు తక్కువ పడిన యెడల తన సొంత డబ్బు కొంత ఖర్చు పెట్టి లైట్లు కార్యక్రమాన్ని పూర్తీ చేశాడని కాలనీవాసులు అభినందించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గారు మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకై అంకితమని నేను కూడా ఆర్థికంగా పేదవాడిని అని ఏదో నాకు తోచిన సహాయం చేస్తున్నాను ఆర్థికంగా ఉన్నవాళ్లు నాకు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నేను సిద్ధం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో. జనిగల గిరి యాదవ్ బైకని నరసింహా యాదవ్ శేఖర్ యాదవ్ రాములు యాదవ్ వెంకటేష్ యాదవ్ శివ యాదవ్ నారాయణ యాదవ్ తోట నరసింహ యాదవ్ నారాయణ యాదవ్ వెంకట్ యాదవ్ బిట్ల కొండల్ రెడ్డి గంజిశ్రీను ఇస్లాక్ తదితరులు పాల్గొన్నారు

## తన సొంత డబ్బులతో 10వ వార్డు ను అభివృద్ధి చేస్తాయిు బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ వార్త మిర్రర్: మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ప్రదర్శనను, వార్డులలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వార్డులలో ఎటువంటి అభివృద్ధి పనులు జరపకుండా టిఆర్ఎస్ పార్టీ కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ లో ప్రధానంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పదో వార్డు లో ప్రజలకు సంబంధించిన కనీస సౌకర్యాలు అయినా పారిశుద్ధ్య నీటి వసతిని ఏర్పాట్లు చెయ్యట్లేదు అయినా తన సొంత డబ్బులతో పదో వార్డు లో బైపాస్ రోడ్డు నుండి రైల్వే వరకు రోడ్డు నిర్మాణాలు చేపడతానని వార్డులలో మిగిలి ఉన్న పనులను పూర్తి చేస్తానని అన్నారు. కరోనా కష్టకాలంలో పట్టణంలో తాను ఎంతమందిని ఆదుకున్న నో ప్రజలకు తెలుసని ఎవరో ఏదో అంటే పట్టించుకునే వాడిది కావాలని పదో వార్డు లో అతి త్వరలో పనులు పూర్తి చేసి జవాబు చెప్పానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జానీ, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, నూకల



వేణుగోపాల్ రెడ్డి ,శేఖర్ రెడ్డి వార్డులోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుంది:ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:మెట్ పల్లి మండలం చెవుల మద్ది పెద్దపూర్ క్యాంప్ వద్ద గల ఇస్కాన్ టెంపుల్ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అనంతరం మాట్లాడుతూ దైవ ప్రార్థన ల ద్వారానే మానసిక ప్రశాంతను పొందవచ్చని అన్నారు.నేటి సమాజంలో వృత్తి రీత్యా ప్రతి ఒక్కరూ తీరిక లేని సమయాన్ని గడుపుతూ మానసిక ఆందోళనకు లోనవుతున్నారు అని దైవ ప్రార్థన ,దైవ దర్శనం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.నేటి యువత నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా డీజే చప్పుళ్ళు మాత్రమే కాకుండా తొమ్మిది రోజులు తొమ్మిది శ్లోకాలు నేర్చుకోవాలని తద్వారా ఆధ్యాత్మిక భావన కలుగుతుంది అని అన్నారు.చెడు అలవాట్లకు,ఆలోచనలు రాకుండా ఉంటుందని అన్నారు.వెంట ఎంపీపీ సాయి రెడ్డి,టీఆరెఎస్ నాయకులు డా.అనూప్ రావు, తదితరులు ఉన్నారు.



## శ్రీ నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట గ్రామంలో శ్రీ నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో యువజన సంఘం బాధ్యులు గణపతికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.అనంతరం అన్నదాతలు చౌదరి పేట జీవన్ రెడ్డి, చిటుకుల శ్రీనివాస్ లు సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి వెంకట్ రెడ్డి, వై జంగారెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి, ఎస్ సురేందర్ రెడ్డి , సంజీవ రెడ్డి, రంగారెడ్డి, వి అజయ్ రెడ్డి, డి సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జీ రాంరెడ్డి, దుర్గారెడ్డి, మహేందర్ రెడ్డి, సాయినాద్ రెడ్డి, సన్నీ,కృష్ణారెడ్డి %డ% కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు “





## ఫ్రీడమ్ బాయ్స్ అధ్వర్యంలో నివేదిత వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

వార్త మిర్రర్, కోరుట్ల. సెప్టెంబర్.4:వినాయక చవితి నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఫ్రీడమ్ బాయ్స్ (శాలివాహన యూత్) ఏకీన్ పూర్ అధ్వర్యంలో మల్లాపూర్ మండలం లోని సాతరం గ్రామము లో గల నివేదిత వృద్ధాశ్రమం లో నిత్యావసర వస్తువులు 1.50కేజీల బియ్యం, 5కేజీల పెసర పప్పు, 5కేజీల కంది పప్పు, 20 లీటర్ల నూనె, 20 కేజీల ఉల్లిగడ్డలు, టమాటాలు, సబ్బులు, అరటి పండ్లు, ఆపిల్స్, బిస్కెట్స్, మిరపకాయలను ఆందిచారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టినప్పుడే నిజమైన దైవాశీస్సులు లభిస్తాయని, రానున్న రోజుల్లో మా యొక్క యూత్ సేవల మరింత విస్తీర్ణం చేస్తూ సమాజ సేవ మరింత పెంపొందిడానికి కృషి చేస్తామని యూత్ సభ్యులు తెలిపారు.వంశీ, సతీష్, రాజేందర్, నాగరాజు, రాకేష్, ప్రశాంత్, వంశీ, పురుషోత్తం, యోగి, రతీష్, పవన్, గణేష్, వెంకట్, రవి తదిధరులు పాల్గొన్నారు.



## ఆర్థికంగా ఇబ్బంది పడేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా:చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్త మిర్రర్:ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని అన్నారు మంజూరైన డబ్బులు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య టిఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశం, బిక్షం, ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, ఎండి షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటిలో నిలబడి నిరసన తెలిపిన సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వేలిమినేడు గ్రామం లో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద మురుగునీరు నిలవకుండా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించాలని మురుగు నీటిలో నిలబడి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డుమీద ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలు కళాశాల కెళ్ళే విద్యార్థులు ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బ్రిడ్జి కింది నుండి వెళ్లాలంటే మొత్తం మురుగు నీరు నిండి ఉండడం వల్ల ప్రజలు దాని నుండే రావాల్సి వస్తుంది మొత్తం మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల దుర్వాసన వస్తుంది రోడ్డుమీద ఉండే కాలనీవాసులు విష జ్వరాలతో అనారోగ్యం పాలవుతున్నారు బ్రిడ్జి కింద నీరు ఉండడంతో హైవేపై వెళ్తూ ప్రమాదాల గురవుతున్నారు కావున వెంటనే జిఎంఆర్ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలన్నారు వివిధ గ్రామాలకు వెళ్లే ముఖ్యమైన దారి నిత్యం వందలాదిమంది వెళ్తారు కనక తక్షణ స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు లేనియెడల గ్రామ ప్రజలందరికీ సమీకరించి హైవే దిగ్బంధనం చేస్తామన్నారు అదే విధంగా ఎంపిటిసి 1 దేశ బోయిన స్వరూప మాట్లాడుతూ గతంలో జిఎంఆర్ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన తాత్కాలికంగానే సమస్య పరిష్కరిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూడడం లేదన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పంది నరేష్ సిపిఎం నాయకులు దేశ బోయిన నరసింహ అరూర్ షంబయ్య డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, సంజీవ విగ్నేష్ ,దండు పవన్ ,ఆరూరి ప్రణీత్, అంతటి ఆది ప్రకాష్ రెడ్డపాక శివ శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల వాసవి కల్యాణ భవనంలో ఫుడ్ ఫెస్టివల్

వార్త మిర్రర్, కోరుట్ల. సెప్టెంబర్.4 : కోరుట్ల పట్టణంలోని వాసవి కల్యాణ భవనం లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ కోరుట్ల ,వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది.ఈ ఫుడ్ ఫెస్టివల్ లో దాదాపు 20 మంది రకరకాల వంటకాలు పురుషులు , హిళలు తయారు చేయడం జరిగింది.ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన వాసవి క్లబ్ వారిని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సుధీర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సురేష్ ,వాసవి క్లబ్ కోరుట్ల అధ్యక్షులు కొత్త సునీల్ ,ప్రధాన కార్యదర్శి రేగొండ శిరీష్ ,కోశాధికారి బాశెట్టి చైతన్య బాబు ,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు నీలి శ్రీలక్ష్మి ,శ్రీపతి వాణి ,భూస మాధురి ,ఉపాధ్యక్షులు మోటూరి ప్రవీణ్ కుమార్,కొత్త వాసు ,మాజీ అధ్యక్షులు అల్లాడి మహేష్ ,మానుక రాజేంద్రప్రసాద్ ,రావికంటి పవన్ ,నారాయణ గురుస్వామి ,ముక్క రాంప్రసాద్ ,మంచాల జగన్, సుందర వరదరాజన్, కూరగాయ ,ల శ్రీహరి ,మేడి కిషన్ ,పుత్తూరు మారుతి,నేతి శ్రీనివాస్ ,నీలి శ్రీనివాస్, గుడిసె కోటేష్ ,వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# జగిత్యాలలో కూరగాయలు మెడలో వేసుకుని మహిళల ర్యాలీ



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 4 వార్త మిర్రర్ : జిఎస్టీ పేరుతో పేద ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ఆరోపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆదివారం రోడ్డు పై బైఠాయించి ధర్నా చేపట్టారు. మెడలో కూరగాయలతో చేసిన దండలు ధరించి వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు నిత్యావసర వస్తువుల పై కూడా 18 శాతం జిఎస్టీ ని విధించి సామాన్యుని నడ్డి విరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు.పాల నుండి మొదలుకొని ప్రతి ఒక్క వస్తువు పై వేసే 18 శాతం జిఎస్టీలో రాష్ట్రానికి కూడా సగం వాటా ఉంటున్నందున టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.సిలిండర్ పై విధించే టాక్స్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి చెందుతుంది కావున ఇటీవల గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిలిండర్ ధరలు తగ్గించాలని నిరసనలు తెలిపారని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువులపై జిఎస్టీ ఎత్తివేసి పేద ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని ,లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు

# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

## మీర్ పేట కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని, ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాన్ని కలిగి ఉండాలని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని తిరుమల నగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా జరిగిన అన్నదానం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్లా అన్నదానం ఎంతో విశిష్టమైనదని, అన్నదానం ద్వారా వినాయక మండపాల ఏర్పాటుకు పరిపూర్ణత చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గారిని కమిటీ వారు కాశీనాథ్ , ఫణి, సాయి,శాలువా కప్పి సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈకార్యక్రమంలో, తిరుమల నగర్ కాలనీ చుట్టూ ఉన్న వివిధ కాలనీల నివాసులు, మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



కోరుట్ల సెప్టెంబర్ 4 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలో మైనారిటీ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. అనంతరం మైనారిటీ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న వివిధ సామాజిక కార్యక్రమాలను గురించి వివరించిన మజర్ మౌలానా. నిరుపేద కుటుంబాలు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరితే వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు సొసైటీ స్థాపించినప్పుడు నుంచి ఇప్పుడు వరకు ప్రతి నెల ఆరు వందల మంది వితంతువులకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహి లు, బీడీ కార్మికులు గీత కార్మికులు, ప్రభుత్వం ప్రతినెల ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఘనత దివ్యాంగులకు నెలకు రూ.3016 వృద్ధులు వితంతువులకు, ఇతర కేటగిరీల వారికి రూ.2016 చొప్పున అందిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలుస్తున్నారని తెలిపారు. సీఎం కెసిఆర్ ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరినీ కోరారు. ప్రజలకు ఇచ్చిన మాటపై నిలబడే నాయకుడు సీఎం కేసీఆర్ పాలనలో పనిచేయడం సంతోషం ఉందన్నన్నారు. ఎమ్మెల్యేగా తనకిచ్చిన ఈ అవకాశాన్ని మీ అందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం పాటుపడతానని త్వరలోనే ప్రతి మీ ఇంటికి వస్తానని అన్నారు.పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను చేయడంతో పాటు వారి ఆత్మగౌరవం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం 57 ఏండ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు నూతన పెన్షన్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతున్నది అన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంతోనే ప్రజా జీవితంలో సంతృప్తి

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11 కోట్లతో వర్షపు నీరు,డ్రైనేజీ నీరు సాఫీగా పోయేలా నాలా పనులు పూర్తి చేసి,గత కొంత కాలంగా వేధిస్తున్న వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు శ్రీధర్ కాలనీ వాసులు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతతో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం లోనే నిజమైన తృప్తి లభిస్తుందని, శ్రీధర్ కాలనీకి వరద సమస్య నుండి శాశ్వత పరిష్కారం లభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహేశ్వరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి నియోజకవర్గ ప్రజల తరుపున మంత్రి ధన్యవాదాలు తెలిపారు. కూరగాయలు, మాంసం,,ఇతర అన్ని వస్తువులు ఒకే దగ్గర ఉండేలా 4 కోట్లతో సమీకృత మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు,మీర్ పేట్ తో పాటుగా, బడ%శీ%గ్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ లలో కూడా ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత వాసుల కోసం జిల్లా లైబ్రరీ లో అన్ని హంగులతో, సదుపాయాలతో నిర్మించినట్లు, విద్యార్థులకు,నిరుద్యోగ యువతకు,పిల్లలకు,మహిళలకు,వృద్ధులకు ఉపయోగపడేలా,ప్రత్యేకంగా



రీడింగ్ రూమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లెల గూడలో కూడా గ్రంథాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాలనీ వాసుల వరద కష్టాలు తీర్చిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట గ్రామంలో శ్రీ నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో యువజన సంఘం బాధ్యులు గణపతికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాతలు చౌదరి పేట జీవన్ రెడ్డి, చిటుకుల శ్రీనివాస్ లు సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి వెంకట్ రెడ్డి, వై జంగారెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి, ఎస్ సురేందర్ రెడ్డి , సంజీవ రెడ్డి, రంగారెడ్డి, వి అజయ్ రెడ్డి, డి సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జీ రాంరెడ్డి, దుర్గారెడ్డి, మహేందర్ రెడ్డి, సాయినాద్ రెడ్డి, సన్నీ, కృష్ణారెడ్డి & కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఊరికొక మంత్రిని పెట్టిన వార్డు ఒక్క ఎమ్మెల్యేని పెట్టిన మునుగోడులో గెలిచేది బిజెపినే

### బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపుని ఎవ్వరూ ఆపలేరు రాష్ట్ర ముఖ్యమంత్రి మునుగోడులో ఊరికొక మంత్రిని పెట్టిన వార్డు ఒక ఎమ్మెల్యేగా పెట్టిన గెలిచేది బిజెపి పార్టీ అని అన్నారు. నాటి మల్లేష్ గౌడ్ కేసీఆర్ ఎన్ని సర్వేలు చేసిన మునుగోడులో గెలిచేది బిజెపి అని అన్నారు. అధికార పార్టీ మునుగోడులో ఎన్ని దళిత. బంధు లు ప్రకటించిన మునుగోడు ప్రజలకు ఎన్ని వరాలు ప్రకటించిన ఆ ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దేనని ప్రజలకు తెలుసు అని అన్నారు. బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్.

## జగిత్యాల జిల్లా లో పిడుగుపాటు తో రైతు మృతి



వార్త మిర్రర్. కోరుట్ల. సెప్టెంబర్.4 : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజారెడ్డి 62 వ్యవసాయ పనుల కోసం వెళ్తున్న సమయంలో పిడుగు పడి మృతి చెందారు.



## ఆర్థికంగా ఇబ్బంది పడేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా: చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్త మిర్రర్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని అన్నారు మంజూరైన డబ్బులు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య టిఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశం, బిక్షం, ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, ఎండి షుకూర్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రుల లో భాగంగా ముగ్గుల పోటీలు

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీలో గల యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో మహిళలు అత్యధికంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాగర్ల గోవర్ధన్ ,యూత్ అధ్యక్షులు నీల శివప్రసాద్ ,ఆవుల ఆనంద్,ఉడుగు నరేందర్ ,మహేష్,మని.అనిల్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిరుమర్తి లింగయ్య

ఇందిరానగర్ గణేశ ఉత్సవాల్లో భాగంగా క్రీ”శే”చిత్రగంటి ఉపేందర్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది

ఎమ్మెల్యే తో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ ఆది మల్లయ్య, కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038



# పేదలపై పెనుబారాన్ని తగ్గించాలి

ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది
రాష్ట్ర ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మిద్దెల జితేందర్

ఎల్బీనగర్ , వార్తా మిర్రర్:రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రామ్ లీలా మైదానం ఢిల్లీలో అధిక ధరలపై ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు , ఎల్బీనగర్ ఎన్నికల ఇన్చార్జ్ మిద్దెల జితేందర్ పాల్గొన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రం నుంచి కార్మికులు, కార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు. గడచిన ఎనిమిది సంవత్సరాల లో మోడీ ప్రభుత్వం కార్మికుల విషయంలో 29 చట్టాల నుంచి నాలుగు చట్టాల కుదించిందని మిద్దెల జితేందర్ తెలిపారు. కార్మికుల విషయంలో ఏమాత్రం ఆలోచన చేయలేనటువంటి మోడీ ప్రభుత్వం అదే విధంగా గడిచిన ఎనిమిది సంవత్సరాల నుంచి ద్రవ్యోల్బణం ఆకాశానంటే విధంగా పెరిగిపోవడంతో బడుగు బలహీన వర్గాలు కార్మికులు కర్షకులు జీవనం సాగించడమే పెనుబారంగా మారిందన్నారు. పెట్రోల్ , డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు దాదాపుగా 50 నుంచి 75% గడిచిన 8 సంవత్సరాలలో పెరగడం అనేది బాధాకరమని ఆయన అన్నారు. ఎంతసేపు ప్రధాని మోదీ ఆదాని, అంబానీ ల కోసమే ఆలోచించేస్తాడు గాని పేదవాని కోసం ఏ రోజు కూడా ఆలోచించడని ఆయన ఆరోపించారు . ఇకనన్న పెంచిన డీజిల్ గ్యాస్ పెట్రోల్ నిత్య సరుకులపై మరియు జీఎస్టీ విషయాలపై ఆలోచించి పేదవారు సుఖశాంతులతో ఉండే విధంగా పాటుపడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జార?ండ్ మాజీ మంత్రి ఐ ఎన్ టి సి నాయకుడైనటువంటి కే ఎన్ త్రిపాటి కేకే తివారి రాకేష్ శెట్టి దేవసిస్ దత్త పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## కొత్త పార్లమెంటుకు అంబేద్కర్ పేరుపెట్టాలి:ప్రజా గాయకుడు గద్దర్

హైదరాబాద్, వార్త మిర్రర్ : ప్రజా గాయకుడు గద్దర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు . కొత్త గెటప్ లో వచ్చిన ఆయనను కొంత మంది గుర్తు పట్టలేదు . పలకరింపు విని వెంటనే గుర్తుపట్టేశారు . ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ , ఎస్టీ ఆర్గనైజేషన్ నాయకులతో కలసి ఆయన బీజేపీ ఆఫీసుకు వచ్చిన గద్దర్ బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ను హగ్ చేసుకున్నారు . కొత్తలుక్ లో కనపడ్తున్నావ్ అంటూ బండి సంజయ్, గద్దర్ తో అనగానే తనదైన శైలిలో స్పందించారు . ఇరువురు కాసేపు సరదాగా నవ్వుకున్నారు .దేశ రాజధాని న్యూఢిల్లీలో కడుతున్న నూతన పార్లమెంట్ భవనానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేశారు . అంబేద్కర్ పేరు పెట్టే అంశాన్ని పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాలని కోరారు . ఇదే విషయంపై ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి . అన్ని ప్రముఖ రాజకీయ , ప్రజా సంఘాల నేతలను కలసి పార్లమెంటులో చర్చకు పెట్టేలా చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించినట్లు గద్దర్ తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు లక్ష్యం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

జవహర్ నగర్ వార్త మిర్రర్:ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వృద్ధులకు ఒంటరి మహిళలకు కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను 894 లబ్ధిదారులకు డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా అందజేశారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు 200 పెన్షన్ ఇచ్చే వారిని టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 2016కు పెంచామని వయోపరిమితిని 65 నుంచి 57 ఏళ్లకు తగ్గించమని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పథకాలను ప్రవేశ పెడుతూ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి కార్పొరేటర్లు జమాల్పూర్ నవీన్ పల్లపు రవి ఏకే మురుగేష్ కుతాడి సాయికుమార్ ఆలూరి సంగీత జిట్టా శ్రీవాణి మెట్టు ఆశాకుమారి కోఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి ఆసరా పెన్షన్ లబ్ధిదారులు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



తాడూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశా
గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న
ఎల్లయ్యను వారి ఇంటికి వెళ్లి పరామర్శిం
ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి గారు.. 5:38

# ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ ago



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:జగిత్యాల పట్టణంలోని 26 , 27 , 13 , 30 , 31 , 42 వార్డులకు చెందిన 235 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డ్ లని స్థానిక సుభి గార్డెన్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ తో కలిసి ఆదివారం పంపిణి చేశారు.కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ , మైనార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,డి ఈ రాజేశ్వర్ ,స్థానిక కౌన్సిలర్లు ,పట్టణ పార్టీ నాయకులు ,మైనార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆసరా పింఛన్ లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ:ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:ప్రజాసంక్షేమ ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మండల కేంద్రంతో కేఎంఆర్ గార్డెన్ తో పాటు , రాఘవపేట్ ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు.కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్ లబ్ధిదారులకు 1851 పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు అమలవుతున్నాయని ఆయన సూచించారు.అలాగే కటికే మండల సంఘం వారికి భవాని నిర్మాణానికి నాలుగు లక్షల 50 వేల ప్రొసీడింగ్ పత్రాలు ని అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాటి పెల్లి సరోజన ఆదిరెడ్డి,వైస్ ఎంపీపీ గౌరీ నాగేష్ ,జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి అధికారి రాజ శ్రీనివాస్ ,తాసిల్దార్ రవీందర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఎంపీటీసీ ఆకుతోట రాజేష్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ఎఎంసి వైస్ చైర్మన్ ముధం శరత్ గౌడ్ ఎంపిటిసి ఏనుగు రామ రెడ్డి సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య ,సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్ కుస్తాపూర్ సర్పంచ్ సరికెల లక్ష్మీ మహిపాల్ ,రత్నాపూర్ సర్పంచ్ మేడి అనుష వినోద్, డీలర్ మల్లయ్య ,సిర్పూర్ సర్పంచ్ గోవింద నాయక్, సర్పంచ్ నత్తి లావణ్య నరసయ్య ఆయా గ్రామాల సర్పంచులు



టిఆర్ఎస్ నాయకులు ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం 3వ డివిజన్ లో సిసి రోడ్ పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

జవహర్ నగర్ వార్త మిర్రర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 3వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో 40.75 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి మల్లారెడ్డి స్థానిక కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్తా తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు కూతాడి శ్రీకాంత్ రాజ్ కుమార్ జిట్టా శ్రీవాణి మెట్టు ఆశకుమారి బింగి లావణ్య సతీష్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్ గుప్తా, ఆర్ఎస్ మహేష్, మెట్టు వెంకన్న, మూడవ డివిజన్ నాయకులు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా, కటకం శ్రీనివాస్, పొలాస కిరణ్ కుమార్, జడల బాలకృష్ణ, పోలాస సాయి, వెంకటేష్, అహ్మద్, హసీనా, సిద్ధమ్మ, శ్యామల, శారద, సోమయ్య, రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు



## బంజారాల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్

తాండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్ దే
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ :మా తాండాలో మా పాలన అనే నినాదాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ , తాండలను గ్రామ పంచాయతీ లుగా మార్చారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బడ%శీ%గ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ తిరుమల నగర్ ఫేజ్ 2 లో తీజ్ పండుగ మహోత్సవం లో ముఖ్య అతిధిగా పాల్గొని బంజారా సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలియజేశారు. బంజారా మహిళలు,యువతులు సాంప్రదాయ నృత్యాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...తుల్జాపూర్ భవాని మాత మా ఇంటి దైవమని,మాత చల్లని ఆశీసులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.అన్ని కుల సంఘాలకు కొకపేట్ లో స్థలాలు కేటాయించిన బంజారా భవన్ కు



మాత్రం బంజారాహిల్స్ లో ఆత్మగౌరవ భవనం నిర్మించారన్నారు.ఈ నెల 17 న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బంజారా భవనం ప్రారంభం సందర్భంగా అందరూ హాజరు కావాలని మంత్రి సబితా రెడ్డి కోరారు. మహేశ్వరంలో సేవాలాల్ మహరాజ్ భవనం నిర్మిస్తున్నాం,ఈ ప్రాంతంలోనూ భవన నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు.తీజ్ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# సంఘ కమ్యూనిటీ హాల్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామంలో సిడిపి, డి ఎం ఎఫ్ టీ నిదులు 6.30లక్షల తో నిర్మించిన మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ నలువాల వాడ మున్నూరు కాపు సంఘ కమ్యూనిటీ హాల్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ .అనంతరం.మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో వినాయకుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,జెడ్పీ చైర్ పర్సన్.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి అధ్యక్షుడు చీటీ వెంకట్ రావు,ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ఏ ఎం సి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి , పి ఏ పి ఎస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ అసిఫ్ , సర్పంచ్ గంగనర్సు రాజన్న,ఉప సర్పంచ్ పద్మ తిరుపతి,గ్రామ శాక అధ్యక్షులు శ్రీనివాస్, ఏ ఎం సి డైరెక్టర్ శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి డైరెక్టర్ మోహన్ రెడ్డి తోట గంగరాజాం ,వార్డ్ మెంబర్స్ వెంకటేష్ రంజిత్ మాజీ ఉప సర్పంచ్ సత్యం,ముస్కెమ్ పోశమల్లు నాయకులు షకీల్,బలే శేఖర్ సింగరపు రాకేష్ ఇప్పల శేఖర్ ముత్యం పెండం శ్రీనివాస్ చిట్యాల లక్షమన్ గంగన్న సోయల్ చెట్లపెల్లి గంగన్న కొల గంగారాం



ఫాయాజ్,పేరుమండ్లు ఏ ఈ రాజ మల్లయ్య, ఎం పి ఓ రవి బాబు, నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 43.48 లక్షల వ్యయంతో 25వ డివిజన్ లో సిసి రోడ్ పనులను మంత్రి మల్లారెడ్డి కార్పొరేటర్ నవీన్ కుమార్ తో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు

జవహర్ నగర్ వార్త మిర్రర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 25 వ డివిజన్ పరిధిలో సి సి రోడ్డు నిర్మించడానికి రూ.43.48 లక్షల డిస్ట్రిక్ట్ మైనింగ్ నిధులతో చేపట్టిన పనులకు మంత్రి మల్లారెడ్డి కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ తో కలసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి కాలనీలకు సి సి రోడ్లను వేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కార్పొరేటర్లు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మన ఓటు మనమే వేసుకుంటే మనదే రాజ్యాధికారం మనమే ప్రజా ప్రతినిధులు. యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు. కొండ గిరి గౌడ్



చౌటుప్పల్ వార్త మిర్రర్ :బిసి లను అణగారిన వర్గాలు అంటున్నారు.బీసీలు ఏ విధంగా అన గారినా వర్గాలు బీసీ ఓట్లతో ఎమ్మెల్యే మంత్రులై వేలాది కోట్లు సంపాదిస్తున్నారు.విషయం బీసీలు తెలుసుకోకుండా 1000“500 కు ఓట్లు అమ్ముకుంటున్నారుఎలక్షన్లో ఎమ్మెల్యేల ఎంపీలుగా పోటీ చేసి మన ఓట్లు మనమే వేసుకుని ఇతర వర్గాలు లాగే మనము కూడా పదవులు చేపట్టొచ్చు కదా స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా అణగారిన వర్గాలు వర్గాలు అని మనల్ని మనం తిట్టించుకొనుచున్నాం....ఈ విషయం బీసీలు ఎందుకు ఆలోచించడం లేదు బీసీల ఓట్లను ఇతర రాజకీయ పార్టీలకు వేయకుంటే వాళ్లకు డిపాజిట్ కూడా రాదు బీసీ మేధావులారా నాయకుల్లారా యువతుల్లారా మహిళల ఆలోచించండి ఆలోచించండి కొండ గిరి గౌడ్. యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు







వీఆర్ఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చనిపోయిన వీఆర్ఏ కుటుంబాలకు నివాళులు అర్పిస్తున్న తెలీకపల్లి మండల వీఆర్ఏ లు మండల జాక్ చైర్మన్ కె అశోక్ కో చైర్మన్ ఇబ్రహీం సెక్రెటరీ జనరల్ టి రాము కో కన్వీనర్లు ఏతపు సాయి సైదులు సుల్తాన్ మరియు జిల్లా జాక్ చైర్మన్ ఆర్ విజయ్ గారు పాల్గొనడం జరిగింది

## కల్వకుర్తి సుభాష్ నగర్ లో రెండు ఇండ్లలో చోరీ

8 తులాల బంగారం, 15,000 నగదు తస్కరణ



సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై, క్లూస్ టీం సిబ్బంది కల్వకుర్తిలోని సుభాష్ నగర్ బ్రిలియంట్ స్కూల్ సమీపంలోని తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో శనివారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. 8 తులాల బంగారం, 15000 నగదును తస్కరించిన సంఘటన ఆదివారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. కల్వకుర్తి సుభాష్ నగర్ లోని ఓ ఇంట్లో డి.రాజ వర్ధన్ రెడ్డి (43), గత కొన్ని సంవత్సరాలుగా అద్దెకు ఉంటూ, ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గణపతి పూజలో భాగంగా మేడిపూర్ గ్రామానికి కుటుంబ సమేతంగా శనివారం రాత్రి వెళ్లారు. ఇంటికి తాళం ఉండడంతో పసిగట్టిన గుర్తు తెలియని దొంగలు, ఇంటి, బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న 8 తులాల బంగారం, 15 వేల నగదును తస్కరించారు. ముందున్న గెలివయ్య ఇంట్లో తాళం పగలగొట్టి చూడగా, ఏమీ లేకపోవడంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. బాధితుడు ద్వారా సమాచారం అందుకున్న కల్వకుర్తి ఎస్.ఐ రమేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

ఆధారాలు సేకరించిన క్లూస్ టీం సిబ్బంది

కల్వకుర్తి సుభాష్ నగర్ బ్రిలియంట్ స్కూల్ సమీపంలోని దొంగలు పడిన రెండు ఇళ్లలో క్లూస్ టీం సిబ్బంది , పలు ఆధారాలను సేకరించారు. ఫింగర్ ప్రింట్స్ తోపాటు పలు నమూనాలను సేకరించారు. ఈ తనిఖీలలో కల్వకుర్తి ఎస్.ఐ తో పాటు పలువురు క్లూస్ టీం సిబ్బంది పాల్గొన్నారు. నైపుణ్యం కలిగిన దొంగల పని అయి ఉండొచ్చని, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### మునుగోడు గడ్డ ..కాంగ్రెస్ అడ్డ టికెట్ ఎవరికిచ్చిన సైనికుల్లా పనిచేస్తాం.

కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సామకూర రాజయ్య



చౌటుప్పల్ వార్త మిర్రర్ :మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డ అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీకి సైనికుల పనిచేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామకూర రాజయ్య అన్నారు. సామకూర రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడవద్దని మన పార్టీ సముద్రం లాంటిదని రానున్న ఎలక్షన్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఉప ఎన్నికల్లో మునుగోడు గడ్డమీద మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ సీటు కేటాయించిన వారికి సైనికుల పనిచేసి మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.

## పూజలుపాల్గొన్న శివాలయం అధ్యక్షుడు



వార్త మిర్రర్ నిఘ ప్రతినిధి:నారాయణపూర్ కుమ్మరి వీధి పూజ కార్యక్రమాలు జరిగినాయి ఈ కార్యక్రమంలో జంగయ్య సత్తయ్య యాదయ్య సతీష్ సోమయ్య యాదయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

### బీ సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శికారి గోపికృష్ణ సంయుక్త కార్యదర్శిగా తుమ్మన పెల్లి రాజేంద్ర ప్రసాద్ లు నియామకం



కోరుట్ల సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:బడుగు బలహీన వర్గాల అభున్నతికి కృషి చేసి బీసీలను అన్నీ రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని ,జాతీయ బీసీ సంఘ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు ,ఈ మేరకు ఆదివారం హైదరాబాదు లోని బీసీ సంఘ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీడ వెంకట చేతుల మీదుగా కోరుట్ల పట్టణానికి చెందిన షికారి గోపికృష్ణను రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యదర్శిగా అలాగే రాష్ట్ర బీసీ వర్ధన సంఘ సంయుక్త కార్యదర్శిగా తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ ను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్ రాజు తంగళ్ళపల్లి రాజ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోలా జనార్దన్ గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రావుల రాజు బీసీ ఐక్య కులాల రాష్ట్ర అధ్యక్షుడు రామకోటి బీసీ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మా వ్యవసాయ భూమి లో హై టెన్షన్ టవర్స్ ఏర్పాటు చేయవద్దు:రైతుల డిమాండ్

**టవర్స్ వేస్తే మా యొక్క జీవనోపాధి కోల్పోతామంటూ రైతుల ఆవేదన**

**మాకు న్యాయం చేయాలని అధికారులకు ఫిర్యాదు**



చౌటుప్పల్, వార్త మిర్రర్:తమ వ్యవసాయ భూమి లో హై టెన్షన్ టవర్స్ ఏర్పాటు చేయవద్దని ఆదివారం గ్రామ రైతులు ఆందోళన చేశారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సర్వేనెంబర్ 242,243 నందు 0-36 గుంటల భూమి కీర్తిశేషులు పోచయ్య పేరుమీద 1954 నుండి ఉందని, పోచయ్య కు ఆరుగురు కొడుకులు ఉన్నారని కుమారుడు పండారి, మనువడు ఐలయ్య లు విలేకరుల సమావేశంలో తెలిపారు. వంశపారపర్యంగా ఉన్న భూమి తమ తాతల కాలం నుంచి ఉందని, ఎటువంటి నోటీసులు లేకుండా తమ వ్యవసాయ భూమి నుండి హై టెన్షన్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆదివారం వారి వ్యవసాయ భూమి వద్ద హైటెన్షన్ టవర్స్ ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభిస్తుండగా వాటిని రైతులు అడ్డుకున్నారు. కొద్దిసేపు టవర్స్ వేస్తున్న సంస్థకు, రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు ఇరువురిని శాంత పరిచారు. రైతు కుటుంబ సభ్యులు చరవాణిలో ఆర్డీవో సూరజ్ కుమార్ కు సమాచారం అందజేశారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం రోజున ఆర్డీవో సూరజ్ కుమార్ ఆఫీసుకు రమ్మని చెప్పారని రైతు కుటుంబ సభ్యులు తెలిపారు. రైతులు వారికి ఆన్యాయం జరుగుతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. వారితోపాటు రైతులు వెంకటేష్, నాగార్జున, కృష్ణ,బుచ్చయ్య, సురేష్, నరసింహ, శ్రీను, కిష్టయ్య, లింగస్వామి, ఆగయ్య ,ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: చలమల్ల కృష్ణారెడ్డి



చౌటుప్పల్, వార్త మిర్రర్:కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాదిరాళ్లని మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ. కేంద్ర ఋూరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో అధికార టీఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజాప్రతినిధులను అంగట్లో సరుకుల్లా కొంటూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుండి ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీనీ ఎవ్వరు బలహీనపరచలేరని కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యకర్తల బలంతోనే మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బోయ రామచంద్రం, ఊదరి శ్యాంసుందర్,నందగిరి భీమయ్య,గ్రామ శాఖ జక్క యాదిరెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్కాపురం నరసింహ,మాజీ ఉపసర్పంచ్ బొమ్మ మైసయ్య, కొండ గణేష్,బొమ్మ తిరుమలేష్,మహేష్,పులిగిల్ల రాము,పన్నాల రాజిరెడ్డి, మెరుగు సాయి,చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ తండాలలో రచ్చబండ కార్యక్రమం



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్:ఇంటింటికి కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్ పంపిణీ చేసి గ్రామ నడిబొడ్డులో రచ్చబండ కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ కడిలబావి తండా ఐదోనల్ తండా గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి గంగ్ర సత్యనారాయణ రావు విచ్చేసి మాట్లాడుతూ తరతరాల నుంచి సేద్యం చేసుకుంటున్న భూములకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇస్తే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టాలను రద్దుచేసి రైతుబంధు రైతు ఇన్సూరెన్స్ ఇతర సబ్సిడీలు రాకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆరుగాలము శ్రమించి తరతరాల నుండి రెక్కల ఆధారముగా కాయ కష్టం చేస్తున్న గిరిజనులకు బతుకుదెరువు తీవ్రంగా ఉన్నదని అన్నారు. నమ్ముకున్న భూమి గ్యారెంటీ లేకుండా అయిందని టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు గిరిజనులను విస్మరించడం సమస్యను పరిష్కరించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు అండగా ఉండి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. దేశములో విపరీతమైన ధరలు పెరిగి గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసరసరకు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యుడు బతుకు భారం అయింది. రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు నియామకాలు నిధుల పేరుతో అధికారంలోకి వచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని ఇప్పటికైనా ప్రజలు చైతన్య వంతులై ఈ పార్టీలకు తగిన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి,రాసమల్ల యాదయ్య,చలమల్ల నరసింహారెడ్డి, మందుగుల బాలకృష్ణ,సుర్వి శంకర్ గౌడ్, మైలారం రాములు, సభావత్ గోవర్ధన్, చిలువేరు నరసింహ, ఉప్పర బోయిన యాదయ్య, కాట్రోత్ గన్నా నాయక్, మాజీ సర్పంచ్ పానుగోతులోక్య, కాట్రోత్ శీను, శ్రీను, కుర్ర దేవా, లచ్చు, కుర్ర కోట, సభావాత్ ముత్య, సబవత్ రాములు, కురుమిద్ద గోపాలు, కాట్రోత్ గావస్య, లచ్చ, రామావత్ పక్కు, రమావత్ గున్న తదితరులు పాల్గొన్నారు

## బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా కొత్త భాను యాదవ్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: మండలంలోని పుట్టపాక గ్రామంలో బీసీ యువజన మండల కమిటీని మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ పాల్గొని బీసీ యువజన సంఘం నారాయణపురం మండల ప్రధాన కార్యదర్శిగా పుట్టపాక గ్రామం చెందిన కొత్త భాను ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. కొత్త భాను మాట్లాడుతూ నాకు నియామకాన్ని సహకరించిన నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి లక్ష్మణ్, బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ ధన్యవాదాలు తెలుపుతూ బీసీల హక్కులకై నిరంతరం పోరాడుతానని రాజ్యాధికారం దిశగా బీసీల ఏకం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగేష్ , సత్య ,కోటి, రాఘవేంద్రా, రాము, సంతోష్, అనిల్, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా సుక్క కృష్ణ

చౌటుప్పల్ వార్త మిర్రర్:చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన సుక్క కృష్ణ ని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతం మరియు జిల్లా చైర్మన్ దర్గాయి హరి ప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ నియమించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం,జిల్లా నాయకులు లందగిరి భీమయ్య,ఎం జె ఎఫ్ మండలం అధ్యక్షులు ఊదరి శ్యామ్,ఊదరి నర్సింహ,చింతల దేవరాజు,దర్శన్ తదితరులు పాల్గొన్నారు

## యంగ్ వారియర్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కోరుట్ల సెప్టెంబర్ 4 వార్త మిర్రర్:కోరుట్ల పట్టణంలోని 22 వార్డ్ బాలాజీ రోడ్ యంగ్ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు ఈ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో వినాయకుణ్ణి రావి ఆకులతో చేసి అలంకరించిన చిన్నారి రిషిత ముగ్గు అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. మొదటి విజేతకు కౌన్సిలర్ నరేష్ నగదు బహుమతి ప్రకటించారు. దీంతో పాటు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మరియు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ,చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో యంగ్ వారియర్స్ యూత్ సభ్యులు,వార్డ్ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038